# బ్రజిల్ కు విదేశీ మంత్రి పర్యటన (అక్టోబర్ 14-17, 2013)

అక్టోబర్ 11, 2013

1. విదేశీ మంత్రి, శ్రీ సల్మాన్ ఖుర్షీద్, అక్టోబర్ 14-17, 2013 లలో బ్రజిల్ పర్యటించనున్నారు. బ్రసీలియా లో బ్రజిల్ విదేశీ మంత్రి శ్రీ లూయిజ్ అల్బెర్తో ఫిగురేదో తో కలిసి ఆయన సంయుక్తముగా ఆరవ భారత్-బ్రజిల్ జాయింట్ కమిషన్ మీటింగ్ ను నిర్వహిస్తారు. ఈ మీటింగ్ లో రెండు పక్షాలు రాజకీయ, ఆర్థిక మరియు వ్యాపార, వ్యవసాయ, విజ్ఞాన మరియు సాంకేతిక, రక్షా, సంస్కృతి, హైడ్రో కార్బన్ ఇత్యాది రంగములతో కూడిన ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యమును చర్చిస్తారు. పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలపైన కూడా వారు అభిప్రాయాలు వెల్లడించుకుంటారు.

2. భారత్ మరియు బ్రజిల్ మధ్య దౌత్య సంబంధాలు 1948 లో మొదలయినవి. పరస్పర ఆసక్తి వున్న విషయాలలో ఏకాభిప్రాయాలు, పరస్పర అంగీకారమైన విలువలు మరియు అన్నీ స్థాయిలలో రాకపోకలతో కూడిన రెండు దేశాల సంబంధాలు హృదయపూర్వకమైన మరియు స్నేహపూర్వక సంబంధాలు. మే 2012 లో బ్రజిల్ రాష్ట్రపతి, మిస్ దిల్మ రౌసెఫ్ఫ్ అధికారిక పర్యటన చేశారు కాగా ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ జూన్ 2012 లో రియో డే జనేరో లో జరిగిన రియో+20 శిఖర సమావేశములో పాల్గొన్నారు.

3. లాటిన్ అమెరికా మరియు కరిబ్బేయన్ లో బ్రజిల్ భారత్ కు ముఖ్యమైన వ్యాపార భాగస్వామి. ద్వైపాక్షిక వ్యాపారం గణనీయంగా 2000 లో యూఎస్ డాలర్ 828 మిలియన్ నుండి 2012-13 లో యూఎస్ డాలర్ 10.6 బిలియన్ లకు పెరిగింది. భారత్ ఎగుమతులు దాదాపు యూఎస్ డాలర్ 6 బిలియన్లు వుండగా దిగుమతులు దాదాపు

యూఎస్ డాలర్ 4.6 బిలియన్లు. వ్యవసాయ, ఐటి, ఫార్మా, తయారీ, హైడ్రో కార్బన్ రంగములలో భారత సంస్థలు యూఎస్ డాలర్ 2.5 బిలియన్ల వరకు పెట్టుబడులు చేశారు.

4. 16-17 అక్టోబర్ 2013 న జరగనున్న లాటిన్ అమెరికా మరియు కరిబ్బేయన్ (ఎల్ఏసి) ప్రాంతీయ భారత రాయబారుల కాన్ఫరెన్స్ ను కూడా విదేశీ మంత్రి నిర్వహించనున్నారు.

న్యూ ఢిల్లీ
12 అక్టోబర్, 2013